# పండుగలు లేవని అపోస్తలుడైన పౌలు చెప్పాడా?

==========================

## క్రైస్తవ బోధకుల అబద్ధపు మాటలు నమ్మి మోసపోకండి

### "పండుగ ఆచరింతము" అని అపోస్తలుడైన పౌలు ఎలా చెపుతున్నాడు?

1 కోరింథీ 5:8 గనుక పాతదైన పులిపిండితోనైనను దుర్మార్గతయు దుష్టత్వమునను పులిపిండితోనైనను కాకుండ, నిష్కాపట్యమును సత్యమునను పులియని రొట్టెతో **పండుగ ఆచరింతము.**

### "పెంతెకొస్తు దినమునకు" యెరూషలేములో ఉండవలెనని అపోస్తలుడైన పౌలు ఎలా త్వరపడుచుండెను?

అ.కార్య 20:16 సాధ్యమైతే **పెంతెకొస్తు దినమున** యెరూషలేములో ఉండవలెనని పౌలు త్వరపడుచుండెను గనుక అతడు ఆసియలో కాలహరణము చేయకుండ ఎఫెసును దాటిపోవలెనని నిశ్చయించుకొనియుండెను.

Isaac E Kusuma

**"యెరూషలేములో రాబోయే ఈ పండుగను తప్పక నేను ఆచరించవలెను" అని అపోస్తలుడైన పౌలు చెప్పుచున్నాడు?**

అ.కార్య 18:21 లోని **"యెరూషలేములో రాబోయే ఈ పండుగను తప్పక నేను ఆచరించవలెను"** అనే ఈ మాట మన తెలుగు బైబిల్లో లేదు. దీనిని పూర్తిగా తీసివేసారు.

Acts 18:21. But bade them farewell, saying, **I must by all means keep this feast that cometh in Jerusalem:** but I will return again unto you, if God will. And he sailed from Ephesus.

## ఛాయ అంటే?

**కొలస్సీ 2:16** వాక్యాన్ని తీసుకుని 99% క్రైస్తవ బోధకులంతా పండుగలు అన్నీ ఛాయ అని చెపుతారు పైగా ఛాయను మనం వెంబడించకూడదు అని అంటుంటారు.

కొలస్సీ 2:16.కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ అమావాస్య విశ్రాంతి దినము అనువాటి విషయములోనైనను, మీకు తీర్పుతీర్చ నెవనికిని అవకాశమియ్యకుడి. 17.ఇవి రాబోవువాటి ఛాయయేగాని నిజస్వరూపము మెస్సీయలో ఉన్నది.

Isaac E. Kusuma

ఈ రెండు వాక్యాలు ఒకసారి జాగ్రత్తగా పరిశీలించండి. రెండు వాక్యాలు ఒకే అర్ధాన్ని కలిగి ఉన్నాయి. అయితే కొలస్సీ 2:16 కి ఒక అర్ధం చెపుతారు అదేరీతిగా ఉన్న 1 తిమోతి 5:14 కి ఇంకో అర్ధం చెపుతారు. ఇది ఎంత మోసమో మీరే గ్రహించండి.

| కొలస్సీ 2:16 | 1 తిమోతి 5:14 |
|---|---|
| కొలస్సీ 2:16.కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ అమావాస్య విశ్రాంతి దినము అనువాటి విషయములోనైనను, మీకు తీర్పుతీర్చ నెవనికిని అవకాశమియ్యకుడి. | 1.తిమోతి 5:14.కాబట్టి యౌవన స్త్రీలు వివాహము చేసికొని పిల్లలను కని గృహపరిపాలన జరిగించుచు, నిందించుటకు విరోధికి అవకాశమియ్యకుండవలెనని కోరుచున్నాను. |

మరి **"విశ్వాసము"** కూడా ఛాయయే గదా! మరి దాని సంగతి ఏమిటి?

హెబ్రీ 11:1.విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది.

Isaac E. Kusuma

**ఇప్పుడు ఎవరూ పూర్తిగా ఎరిగినవారు లేరు. అందరూ ఛాయలోనే బ్రతుకుతున్నారు, ఛాయలోనే నడుస్తున్నారు. ఛాయలోనే నడవాలి కూడా: పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణముకానిది నిరర్థకమగును.**

1.కొరింథీ 13:9. మనము కొంతమట్టుకు ఎరుగుదుము, కొంతమట్టుకు ప్రవచించుచున్నాము గాని
10.పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణముకానిది నిరర్థకమగును.
11.నేను పిల్లవాడనైయున్నప్పుడు పిల్లవానివలె మాటలాడితిని, పిల్లవానివలె తలంచితిని, పిల్లవానివలె యోచించితిని. ఇప్పుడు పెద్దవాడనై పిల్లవాని చేష్టలు మానివేసితిని. 12.ఇప్పుడు
అద్దములో చూచినట్టు సూచనగా చూచుచున్నాము; అప్పుడు ముఖాముఖిగా చూతుము. ఇప్పుడు కొంతమట్టుకే యెరిగియున్నాను; అప్పుడు నేను పూర్తిగా ఎరుగబడిన ప్రకారము పూర్తిగా ఎరుగుదును.

**Bro. Isaac E. Kusuma**
**98493 85038**

Isaac E. Kusuma